APTEL/25/A2843

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 25    ప్రకాశం, ఆదివారం 19- 10 - 2025    పేజిలు : 4    వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349










**క్రైమ్ కౌంటర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిషా, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టీ ఐ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఇసి అవగాహన కార్యక్రమాలు క్షేత్రస్థాయి వరకు తీసుకుని వెళ్లటంలో సఫీలికృతం అవుతున్నారని ఇదే స్ఫూర్తితో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వారికి ప్రభుత్వ పథకాలు చేరువయ్య విధంగా చూడాలని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ జయమ్మ పేర్కొన్నారు శనివారం మేదరమెట్ల లోని హెల్ప్ టి ఐ కార్యాలను సందర్శించి ఇక్కడ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు, హై రిస్క్ సెక్స్ వర్కర్స్ కు ట్రాన్స్ జెండర్స్ కు ఎం ఎస్ ఎం లకు సేవలు అందిస్తున్న సేవలు గురించి, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ ని అడిగి తెలుసుకున్నారు క్రమం తప్పకుండా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు మందులు వాడుకునే విధంగా చూడాలని ఆర్ఎంసి, ఆర్ పి ఆర్,ఐ సి టి సి వైద్య పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలనీ ఏ. ఆర్ టి మందులు క్రమం తప్పకుండా వాడాలని , రాబోయే రోజుల్లో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అతి సమీపంలో మందులు అందే విధంగా అద్దంకిలో ఏఆర్టి సెంటర్ ప్రారంభించడం జరుగుతుందని హెచ్ఐవి ఎయిడ్స్ గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యశాల నుంచి వాళ్లను ప్రాణాపాయం నుండి కాపాడాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ అద్దంకి ప్రైమరీ హెల్త్ ఓ ఆర్ డబ్ల్యు ఆర్ కృష్ణవేణి పాల్గొన్నారు సెంటర్ వైద్య అధికారులు డాక్టర్ చిట్టిబాబు, డాక్టర్ మౌనిక, ఎం పి హెచ్ ఈ ఓ లు ఏ నాగేశ్వరావు బ్రహ్మానందం హెల్ప్ టి ఐ మేదరమెట్ల ప్రోగ్రామ్ మేనేజర్ బి దుర్గా సురేంద్ర, ఏఎన్ఎం జె రాధమ్మ, ఓ ఆర్ డబ్ల్యు ఆర్ కృష్ణవేణి పాల్గొన్నారు....

## వ్యాధులు అప్రమత్తంగా ఉండాలి.. ఎంపీడీవో శంకర్రావు



**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** వర్షాకాలం ప్రారంభమైనందున జరాలు ,వాంతులు, విరోచనాలు తదితర వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఎంపీడీవో శంకర్రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మురుగు కాలువ లలో పూడికను, పిచ్చి మొక్కలను తొలగించాలని చెప్పారు. మంచినీటి బావులు, ట్యాంకులు, రోడ్ల వెంబడి కోర్నేషన్ కార్యక్రమం గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు చేయాలని ఆదేశించారు.సౌమిత్ర సర్వేకార్యక్రమము మండలములోని కాకుటూరు కలవల్ల, కొండసముద్రం, నల దలపూరు, సామీర పాలెం, పోలినేని పాలెం, సింగమనేని పల్లె ఆన్లైన్లో , క్షేత్ర స్థాయిలోఉన్న ఖాళీ స్థలాలు, ఇళ్ల స్థలాలకు లెక్కలలో తేడాలో ఉన్నాయా అని పరిశీలిస్తారని ఎంపీడీవో శంకరరావు అన్నారు. గ్రామ సర్వేయర్లు, గ్రామ కార్యదర్శిలు, తదితరులు సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎంపీడీవో శంకర్రావుచెప్పారు. పి ఎం ఎ జి వై మొదటి విడత ఎక్కువఎస్సీ జనాభా ప్రకారం గ్రామాలలో గ్రామసభలను నిర్వహించి పనులు గుర్తిస్తారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో ఇంకొక పంచాయతీకి తూ 20 లక్షలు నిధులను కేటాయిస్తారని చెప్పారు. రెండవ విడతలో పోకూరు, నలద లపూరు, లింగపాలెం, పోలిని చెరువు గ్రామాల%శ్రీ%ఎంపికయ్యని తెలిపారు. ఆయా గ్రామాలకు ఇంకా నిధులు మ%శీ%జూరు కాలేదని పేర్కొన్నారు.

## ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో గ్యాన్‌ల ప్రభావం స్వయంచాలక వాహన భద్రతపై సెమినార్

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మాం కందుకూరు రూరల్,:** ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల సైబర్ శాఖ రెండో, మూడో సంవత్సరం విద్యార్థుల కోసం స్వయంచాలక వాహన భద్రతపై గ్యాన్‌ల ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సాంకేతిక అవగాహన పెంపొందించడమే కాక, పరిశ్రమలోని తాజా మార్పులు, సవాళ్లను అర్థం చేసుకోవడానికి వేదికగా నిలిచింది.కార్యక్రమాన్ని సైబర్ శాఖ హెచ్.వో.డి డా. కె. సుబ్బా రెడ్డి ఆధ్వర్యంలో, కళాశాల పూర్వ విద్యార్థిని సి. హెచ్. సమ్యుక్త నిర్వహించారు. సి. హెచ్. సమ్యుక్త సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలో తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. గ్యాన్‌ల భవిష్యత్తు పరిధి, స్వయంచాలక వాహనాల భద్రతపై దాని ప్రభావం, వాస్తవ ప్రపంచంలో దాన్ని ఉపయోగించడంలో ఉన్న సవాళ్లను స్పష్టంగా వివరించారు. విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాలను తెలుసుకోవడం, పరిశీలించడం మరియు సృజనాత్మకతతో కొత్త ఆవిష్కరణలకు దారితీసే అలవాటును పెంపొందించుకోవడం అవసరమని చెప్పారు.కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని, పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచడం ద్వారా ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలు కళాశాల నాణ్యతకు నిదర్శనం అని పేర్కొన్నారు.డా. సి. హెచ్. రవి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, మాట్లాడుతూ, ఇలాంటి సదస్సులు విద్యార్థులకు నవీన సాంకేతికతలలో సానుభూతి, సమస్యలు గుర్తించడంలో ఆవిష్కరణాత్మక దృష్టి పెంపొందించడంలో ముఖ్యమైన వేదిక అని చెప్పారు. ఇవి విద్యార్థులను పరిశ్రమలో ఎదురయ్యే విభిన్న సమస్యలను




అర్థం చేసుకోవడంలో, వాటికి వ్యూహాత్మక పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడతాయని పేర్కొన్నారు.కె. సుబ్బా రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి సదస్సులు విద్యార్థుల్లో ప్రాక్టికల్ అనుభవం, పరిశ్రమలో ఉపయోగకరమైన పరిజ్ఞానం, భవిష్యత్తు పరిశోధనలకు ప్రేరణ కలిగించే వేదికలని చెప్పారు. విద్యార్థులు సాంకేతిక సమస్యలను విశ్లేషించడంలో, సృజనాత్మకంగా ఆలోచించడంలో ఈ సదస్సు కీలకమని తెలిపారు సైబర్ శాఖ అధ్యాపకులు, విద్యార్థులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సు విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన, పరిశ్రమ దిశలో ఆలోచన, సృజనాత్మకత మరియు ఆవిష్కరణాత్మక దృక్పథాన్ని పెంపొందించడంలో ప్రధాన పాత్ర పోషించింది. ఈ వేదిక ద్వారా విద్యార్థులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అర్థం చేసుకొని, భవిష్యత్తులో పరిశోధన, అభివృద్ధి రంగాల్లో ముందుకు సాగడానికి సన్నద్ధమయ్యారు.

## తేజ దివ్య కీర్తన, గీతలకు అభినందనలు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** 2025: 26 సంవత్సరానికి గాను సపాట్ బాల్ అండర్19 ఎస్ జి ఎఫ్ సెలక్షన్ ఒంగోలులోని ఏబిఎం కళాశాలలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎలక్షన్లలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కందుకూరు నుంచి అండర్ 19 రాష్ట్ర స్థాయి సెలక్షన్ కు జె. తేజ దివ్య కీర్తన 10వ తరగతి ప్రధానోపాధ్యాయురాలు కే. ద్వారకరాణి, పిడీలు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.జిల్లా స్థాయికి ఎంపికైన గీత.. ఇటీవల జిఎస్టిపై పాఠశాలలో నిర్వహించి, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి చిత్రలేఖనము పోటీల్లో పదో తరగతి విద్యార్థిని కే గీత ఎంపికయ్యారు. హెచ్ఎం ద్వారకా రాణి, బోధన, బోధన నేతర, సిబ్బంది అభినందనలను తెలియజేశారు.

# స్వలాభం కోసం పార్టీలు మారడం ఆనవాయితీ




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి వలేటి వారిపాలెం,** మండలంలోని అంకభూపాలపురంలో స్వలాభం కోసం పార్టీలు మారడం ఆనవాయితీగా మారిందని మండల వైసీపీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీ నరసింహము అన్నారు. స్వార్థం కోసం పార్టీలు మారినా ఏ పార్టీకి చెందిన ఓట్లు ఆ పార్టీకి నిలకడగా ఉంటాయని ఆయన అనుభవ పూర్వకంగా వివరించారు. ఇందుకు చరిత్ర నిదర్శనమని వివరించారు.శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల అంక బొపాలపురంలో కొందరు టిడిపిలో చేరినవిషయం. అయితే ఈ చేర్పులతో అంక భూపాలపురంలో వైసీపీ ఖాళీ అయిందని మీడియా కథనాలు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ పై విధంగా వివరణ ఇచ్చారు. వాస్తవానికి 2004 వైసీపీకి 200 మెజార్టీ ఉన్నటువంటి తెలిపారు. 2009లో కొంతమంది టీడీపీలో చేరినప్పటికీ కేవలం 19 ఓట్లు మెజార్టీతోనే నిలబడిందన్నారు. అదేవిధంగా 2013లో ఆ గ్రామ సర్పంచ్ పుల్లయ్య తన సహచరులతో మాచవరం వెళ్లి మహీదర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరినప్పటికిని ఆ పార్టీకి 2016లో ఆశించిన రీతిలో ఓట్లు పడలేదని చెప్పారు.2016లో వైసీపీ నుంచి టీడీపీకి వెళ్లినప్పటికిని ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో 200 మెజార్టీతో నిలబడిందన్నారు. ఆ తర్వాత 2024 లో జరిగిన ఎన్నికల్లో బుర్ర మధుసూదన యాదవ్ కు కేవలం 82 ఓట్లు దక్కినట్లు వివరించారు. ఈ గ్రామంలో గత కొంతకాలంగా నెలకొన్న భూవివాదమే ఈ మార్పులు చేర్పులకు ఆద్యం పోస్తుంది అన్నారు. సుమారు 50ఏళ్ల కిందట గ్రామంలో గల ప్రభుత్వ భూములపై ఆధిపత్యం కోసం అధికార పార్టీని ఆశ్రయించడం జరుగుతుందని ఆన్నారు . అయినా ఆయా పార్టీలకు మేలు జరగడంలేదని లక్ష్మీనరసింహం వివరించారు. ఈ వాస్తవాలను ప్రజల గమనించాలని సూచించారు. అదేవిధంగా అసైన్డ్ భూములను ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొవాలని ఇందుకు స్థానిక ఎమ్మెల్యే ఇంటూరీ నాగేశ్వరరావు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు

# ఆడపిల్లలపై వివక్ష వద్దు

కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 18 ఆడపిల్ల పుట్టిన, మగ పిల్లవాడు పుట్టినా ఇద్దరు సమానమేనని, ఆడపిల్లలపై వివక్ష వద్దని కలెక్టర్ సిరి అన్నారు. శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ విజయ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువుకునే హక్కు ఉం దని, వారిని బాగా చదివించాలన్నారు. తాను ప్రస్తు తం కలెక్టర్‌గా ఉ న్నాను అంటే దానికి తన తల్లియే కారణమన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లల చదువు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 'తల్లికి వందనం' ప్రవేశ పెట్టిందన్నారు. పెద్దపాడు చిల్డ్రన్స్ హోం చిన్నారులు, శిశు గృహానికి చెం దిన చిన్నారులు ప్రదర్శించిన ఆట పాటలు, నాటకాలు ఆకట్టుకున్నాయి. గాంధీ వేషం వేసి అందరిని అలరించిన శిశుగృహ చిన్నారని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ పి.శాంతికళ, సీపీవో భారతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ జుబేదాబేగం, అగినెస్ట్ సెక్సువల్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ మాధవీ శ్యామల, జిల్లాల బాలల సంరక్షణ అధికారి టి.శారద, మహిళా పోలీసస్టేషన్ సీఐ విజయలక్ష్మి పాల్గొన్నారు.

